ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 ✦ సంచిక (Issue): 268 ✦ Published From: నంద్యాల (Nandyal) ✦ పేజీలు 2 ✦ https:www.prajarepublic.com ✦ వెల - 1/-
మంగళవారం 29 ఏప్రిల్ 2025
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole







# రైతే రాజు... రైతుకు అండగా

# రాయితీకి సేద్యపు యంత్రాలు



## జిల్లాకు రూ.2.86 కోట్ల సబ్సిడీ నిధులు

## 611 మంది రైతుల నుంచి దరఖాస్తులు

## అధికారుల జేబుల్లోకి రాయితీ నిధులు

ఏప్రిల్ 29 ( రిపబ్లిక్ న్యూస్): రైతే రాజు రైతుకు పండగ రాయతి యంత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. 611 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రమయ్యేకొద్దీ యాంత్రీకరణ పెరుగుతోంది. రూ.వేలు.. లక్షలు వెచ్చించి యంత్రాలు కొనలేని రైతులకు రాయితీపై ఇవ్వాల్సిన బాధ్యత పాలకులపై ఉ ంది.వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రమయ్యేకొద్దీ యాంత్రీకరణ పెరుగుతోంది. రూ.వేలు.. లక్షలు వెచ్చించి యంత్రాలు కొనలేని రైతులకు రాయితీపై ఇవ్వాల్సిన బాధ్యత పాలకులపై ఉ ంది. కూటమి ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ యంత్రాలను రైతులకు రాయితీపై ఇస్తోంది. జిల్లాలకు వ్యవసాయ యాంత్రీకరణ కోసం సబ్సిడీ నిధులు రూ.2.86 కోట్లు కేటాయించింది. వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల పంపిణీ లక్ష్యంగా పెట్టుకుంది. రైతుల నుంచి 611 దరఖాస్తులు వచ్చాయి. అయితే.. వీటి ధరలు నిర్ణయించడంలో అధికారులు చేతివాటం కారణంగా సబ్సిడీ నిధులు దారి మళ్లుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి.



### ప్రధాన జీవనాధారం వ్యవసాయం

జిల్లాలో ప్రధాన జీవనాధారం వ్యవసాయం. ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 4,19,221 హెక్టార్లు ఉంది. ప్రధానంగా పత్తి, వేరుశనగ, మిరప, కంది.. తదితర పంటలు సాగు చేస్తున్నారు. మరో 55 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు పండిస్తున్నారు. అనధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో 4,500 ట్రాక్టర్లు, 2,500 వరకు రోటోవేటర్లు, 25 వరకు వరి కోత మిషన్లు (ప్యాడీ త్రెషర్స్), 375 హార్వెస్టర్లు, 750కి పైగా మినీ ట్రాక్టర్లు, వందకు పైగా వపర్ టిల్లర్లు వినియోగిస్తున్నట్లు అంచనా. వ్యవసాయంలో కూలీల కొరత కారణంగా ఏటేటా సీజన్‌లో వందల ట్రాక్టర్లు రైతులు కొనుగోలు చేస్తున్నారు. అదే క్రమంలో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు సులువుగా రుణాలు ఇస్తుడడంతో రైతులు డౌన్ పేమెంట్ చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. అయితే.. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు వ్యవసాయ యాంత్రాలకు రాయితీ ఇవ్వకపోవడంతో యంత్రాలు, సేద్యపు పనిముట్లు, ట్రాక్టర్లు రైతులే పూర్తి ధర చెల్లించి బయట మార్కెట్లో కొనుక్కోవలసి వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని పునరుద్ధరించారు. ఐదేళ్ల తర్వాత ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తా అనడంతో అన్నదాతలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు.




### జిల్లాకు రూ.2.86 కోట్ల రాయితీ

జిల్లాకు 2.86 కోట్ల రాయతి వచ్చింది. జిల్లాలో 515 పవర్ స్ప్రేయర్లకు రూ.52 లక్షలు, 4 ట్రాక్టర్ ద్వారా పురుగు మందులు పిచికారి యంత్రాలకు రూ.1.64 లక్షలు, 23 బ్యాటరీలకు రూ.25 వేలు, 24 రోటోవేటర్లకు రూ.24 లక్షలు, 750 ట్రాక్టర్ దున్నకం చేసే వ్యవసాయ పనిముట్లకు రూ.2.05 కోట్లు, 5 పవర్ టిల్లర్లకు రూ.5 లక్షలు, 17 కలుపు మొక్కలు తొలగించే యంత్రాల (పవర్ వీడర్)కు రూ.5.95 లక్షలు, 13 కలుపు మొక్కలు కత్తిరింపు యంత్రాలు (బ్రష్ కట్టర్స్)కు రూ.5.68 లక్షలు చొప్పున దాదాపు 1,660 వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు రైతులకు రాయితీపై ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో మండలాల వారిగా పని చేసే వీటికి ప్రభుత్వం రాయితీ నిధులు రూ.2.86 కోట్లు కేటాయించింది. ఆన్‌లైన్లో ఇప్పటి వరకు కేవలం 611 మంది రైతులు మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామాల్లో సరైన ప్రచారం, అవగాహన కల్పించకపోవడం వల్ల రైతులు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.



### పూర్తి ధర.. సబ్సిడీ

ప్రభుత్వం ఇచ్చే రాయితీ వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు సరఫరా అనుమతి పొందిన పలు కంపెనీలు కోటేషన్లు ఇచ్చాయి. మోడల్‌ను బట్టి ఒక్కో కంపెనీ ఒక్కో ధర నిర్ణయించాయి. ట్రాక్టర్ల ద్వారా సేద్యం చేసే పనిముట్ల ధర కనిష్ఠం రూ.14,851, గరిష్ఠంగా రూ.3,31,500 ఉంది. వీటికి సబ్సిడీ రూ.7,425 నుంచి రూ.50 వేల వరకు ఇస్తారు. రోటోవేటర్ ధర కనిష్ఠంగా రూ.79,560, గరిష్ఠంగా రూ.1,45,860 ఉంటే.. రాయితీ ఎంచుకునే కంపెనీ రోటావేటర్ ధరపై రూ.50 వేలకు మించకుండా 50 శాతం ఇస్తారు. పవర్ స్ప్రేయర్ల కనిష్ఠ ధర రూ.9,435 నుంచి గరిష్ఠంగా 41,820 ఉంది. వీటికి రూ.10 వేలకు మించకుండా 50 శాతం రాయితీ ప్రభుత్వం ఇస్తుంది. ట్రాక్టర్ ద్వారా పురుగుమందు పిచికారి చేసే స్ప్రేయర్ల ధర కనిష్ఠగా రూ.48,960 కాగా గరిష్ఠంగా రూ.6,88,500 కోటేషన్ ఇచ్చారు. రాయితీ మాత్రం రూ.41 వేలకు మించకుండా 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తున్నది.



పి.నజీర్ అహమ్మద్ కర్నూలు బ్యూరో

### అధికారుల జేబుల్లోకి రాయితీ

రాయితీ వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు సరఫరా కోసం ఆయా కంపెనీలు ఇచ్చిన కొటేషన్ ధరలకు, బయట మార్కెట్‌లో ధరలకు భారీగా తేడా ఉందని రైతులు వాపోతున్నారు. జిల్లాలో 515 పవర్ స్ప్రేయర్ల పంపిణీకి దరఖాస్తులు స్వీకరించారు. రైతులు ఎక్కువ శాతం 908, 708 నంబరు మోడళ్లను తీసుకోడానికి ఆసక్తి చూపుతున్నారు. వీటి ధర రూ.26,010కు వివిధ కంపెనీలు కొటేషన్ ఇచ్చాయి. అయితే.. బయట మార్కెట్‌లో రూ.21-22 వేలకు మించడం లేదని అంటున్నారు. అంటే ఒక్కో స్ప్రేయర్‌పై రూ.4-5 వేలు తేడా ఉంది. అలాగే.. రోటోవేటర్ గరిష్ఠ ధర రూ.1,45,860కు కొటేషన్ ఇచ్చారు. అవే కంపెనీ రోటోవేటర్ రూ.1.15 లక్షలకు మించడం లేదు. ఎమ్మిగనూరుకు చెందిన ఓ రైతు ప్రైవేట్ ఫైనాన్స్‌లో రుణం తీసుకొని రోటోవేటర్ రూ.1.15 లక్షలకు కొనుగోలు చేశారు. దీనిపై రూ.30 వేల వరకు తేడా ఉందని అంటున్నారు. అంటే.. కంపెనీ ఇచ్చిన కొటేషన్లు ఆమోదం తెలిపిన అధికారులకు వాటా ఇవ్వాల్సి రావడంతోనే ధరల్లో భారీగా తేడా ఉంటుందని ఓ కంపెనీ ప్రతినిధి ఒకరు పేర్కొనడం కొసమెరుపు.

# పహల్గాం ఉగ్రదాడి..
# రేపు మోదీ అధ్యక్షతన కీలక భేటీ

దేశ భద్రతకు సంబంధించి ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం కీలక సమావేశం జరగనుంది.



దిల్లీ, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్): పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తోంది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. దీనికి ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షత వహించనున్నారు. ఘటన జరిగిన వెంటనే ఈ కమిటీ ఒకసారి భేటీ అయిన సంగతి తెలిసిందే.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన తొలిసారి గత బుధవారం ఢిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నరమేధానికి పాల్పడిన ముష్కరులను శిక్షించడంతో పాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడతామంటూ పాకిస్థాన్ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ దేశంపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. దౌత్య సంబంధాల స్థాయినీ తగ్గించింది. సింధూ జలాల ఒప్పందం అమలును తక్షణమే నిలిపివేసింది. నిన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ భేటీ అయిన సంగతి తెలిసిందే. పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది.

## తిరుపతిలో విషాదం.. భవనం పైనుంచి పడి ముగ్గురు కార్మికుల మృతి

తిరుపతి, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్): తిరుపతి నగర సమీపంలోని మంగళం పరిధిలో విషాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవనం పైనుంచి ప్రమాదవశాత్తు పడి ముగ్గురు మేస్త్రీలు దుర్మరణం పాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. తుడా క్వార్టర్స్‌లోని హెచ్ఐజీ విభాగంలో ప్లాట్ నంబర్ 63లో శ్రీకాళహస్తికి చెందిన ఆండాలయ్య ఐదంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. దీనికి సంబంధించిన పనులను పెళ్లకూరు మండలం అక్కగారిపేటకు చెందిన బొటోతొట్టి శ్రీనివాసులు (40), ఒంగోలుకు చెందిన వసంత్, కె.శ్రీనివాసులు, కావలికి చెందిన మాధవ చేస్తున్నారు. ఐదో అంతస్తులో పని జరుగుతున్న సమయంలో మేరవ కర్రలు ఊడిపోయాయి. ఈ క్రమంలో మాధవ తప్పించుకోగా.. మిగిలిన ముగ్గురూ పైనుంచి కిందపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటనాస్థలానికి పోలీసు, రెవెన్యూ, నగరపాలక సంస్థ అధికారులు చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రుయాకు తరలించారు.



# కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు ఉదయ్ ప్రయాణం

## స్ఫూర్తిదాయకం:సీఎం చంద్రబాబు, లోకేశ్

ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ కృష్ణారెడ్డి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు చేసిన ప్రయాణం అభినందనీయమని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్నారు.



అమరావతి, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్): ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ్కృష్ణారెడ్డి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు చేసిన ప్రయాణం అభినందనీయమని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ధైర్యం, అవిశ్రాంత కృషి ఉంటే ఏ కల కూడా పెద్దది కాదని ఉదయ్ రుజువు చేశారని సీఎం పేర్కొన్నారు. కష్టపడేవారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారిగా ఉదయ్ ఎదిగారని లోకేశ్ కొనియాడారు. ఆయన ప్రయాణంలో ధైర్యసాహసాలు, త్యాగం, అవిశ్రాంత సంకల్పం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఉల్లపాలేనికి చెందిన ఉదయ్కృష్ణారెడ్డి.. ఇటీవల వెల్లడైన సివిల్స్ ఫలితాల్లో 350వ ర్యాంక్ సాధించారు.

# హైదరాబాద్లో మిస్ వరల్డ్ పోటీలు..
## ఏర్పాట్ల పై సీఎం రేవంత్ సమీక్ష

మిస్ వరల్డ్ -2025 పోటీల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. నగర సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

హైదరాబాద్, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్): మిస్వరల్డ్ - 2025 పోటీల ఏర్పాట్లపై ఉ న్నతాధికారులతో సీఎం రేవంత్రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లను అధికారులు సీఎంకు వివరించారు. మే 10న పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. అతిథులకు, పోటీల్లో పాల్గొంటున్నవారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని రేవంత్రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఎయిర్పోర్టు, హోటళ్లు, చారిత్రక కట్టడాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉ ండాలన్నారు. అతిథులు పర్యాటక ప్రాంతాలు సందర్శించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగర సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.



# పాక్‌కు అనుకూలంగా మాట్లాడితే అక్కడికే వెళ్లిపోండి:పవన్ కల్యాణ్

మత ప్రాతిపదికన 26 మందిని చంపినా పాకు అనుకూలంగా మాట్లాడటం సరికాదని, అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.



మంగళగిరి, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్): మత ప్రాతిపదికన 26 మందిని చంపినా పాకిస్థాన్కు అనుకూలంగా మాట్లాడటం సరికాదని, అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మత ప్రాతిపదికన చంపడం సరికాదన్నారు. ఇటీవల జమ్ముకశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మంగళగిరి సి.కె. కన్వెన్షన్లో హాలులో నివాళుల కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలన్నారు. కశ్మీర్ భారత్ లో భాగమని, ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదని చెప్పారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా కావలికి చెందిన మధు-సూదన్రావు కుటుంబానికి పార్టీ తరఫున రూ.50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని అన్నారు. "సత్యం మాట్లాడాలంటే చాలా ధైర్యం కావాలి. చనిపోయిన మధుసూదన్రావు ఎవరికి హాని చేశారు?. కుటుంబాన్ని తీసుకొని కాశ్మీర్కు వెళ్తే చంపేశారు. కశ్మీర్ మనది కాబట్టే అక్కడికి వెళ్లామని మధు భార్య చెప్పారు. హిందువులకు ఉన్న దేశం ఇదొక్కటే. ఇక్కడ కూడా ఉండొద్దంటే ఎక్కడికి పోవాలి?. యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలి. మత కలహాలు సృష్టించే వారిపై అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు.


printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సరైన సమయంలోనే పద్మ భూషణ్ వచ్చింది

## :అవార్డుపై స్పందించిన బాలకృష్ణ

ఈ ఏడాది పద్మభూషణ్ అవార్డును అందుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని బాలకృష్ణ అన్నారు.



తనకు సరైన సమయంలోనే పద్మభూషణ్ వచ్చిందని బాలకృష్ణ అన్నారు. సోమవారం దిల్లీలో జరిగిన పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి పంచెకట్టులో వచ్చిన ఆయన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 66 "చాలా సంతోషంగా ఉ ంది. నా అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అలాగే భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు. నాకు ఈ అవార్డు ఎప్పుడో రావాల్సిందని కొందరు అభిమానులు అభిప్రాయపడుతుంటారు. వారికి నేను చెప్పే సమాధానం ఒక్కటే.. నాకు సరైన సమయంలోనే పద్మభూషణ్ వచ్చింది. నేను నటించిన నాలుగు సినిమాలు వరుసగా సూపర్ హిట్గా నిలిచాయి. క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభించి 15 సంవత్సరాలు అయింది. ముఖ్యంగా నేను సినీ కెరీర్ ప్రారంభించి 50 ఏళ్లు పూర్తయింది. అందుకే ఈ ఏడాది నాకు ఎంతో ప్రత్యేకం " అని చెప్పారు. నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు తనయుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏకైక అగ్ర నటుడిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్ గా ఎంతోమందికి ఆపన్నహస్తం అందిస్తున్నారు. ఈక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.


### ఐకమత్యంతో ఉండాలి: అజిత్ కుమార్



సోమవారం జరిగిన పద్మ అవార్డుల ప్రదానోత్సవంలో కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కూడా పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడిని ఖండించారు. బాధిత కుటుంబాలకు తన సంతాపం తెలిపారు. అందరూ ఒకరినొకరు గౌరవించుకోవాలని మతాలకు, కులాలకు అతీతంగా ఐకమత్యంతో ఉండాలన్నారు. "అలాంటి దారుణమైన ఘటనలు మరోసారి జరగకూడదని ఆశిస్తున్నాను. ఈరోజు నేను సాయుధ దళాలను కలిశాను. వారి త్యాగాలకు వందనం చేయాలి. వారందరి కారణంగానే మనం ప్రశాంతంగా నిద్ర పోగలుగుతున్నాం" అని తెలిపారు.

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1982 : అంతర్జాతీయ నృత్య దినోత్సవం
- 1917 : హేతువాది ఆవుల గోపాలకృష్ణమూర్తి జననం (జ. 1966).
- 1990 : బొరిస్ ఎల్సిన్ రష్యా అధ్యక్షుడిగా ఎన్నికైనాడు.
- 1848 : భారత చిత్రకారుడు రాజా రవివర్మ జననం (మ. 1906). (చిత్రంలో)
- 1970 : అమెరికన్ టెన్నిస్ క్రీడాకారుడు ఆంద్రీ అగస్సీ జననం.
- 1979 : భారత క్రికెట్ క్రీడాకారుడు ఆశిష్ నెహ్రా జననం.
- 2003 : స్వాతంత్ర్యసమరయోధుడు, గాంధేయవాది వావిలాల గోపాలకృష్ణయ్య మరణం (జ. 1906)



అంతర్జాతీయ నృత్య దినోత్సవం



ఆవుల గోపాలకృష్ణమూర్తి




బొరిస్ ఎల్సిన్




రాజా రవివర్మ



ఆంద్రీ అగస్సీ



ఆశిష్ నెహ్రా



వావిలాల గోపాలకృష్ణయ్య

రిపబ్లిక్ సినిమా CINEMA

# ఓటీటీలోకి కొత్త చిత్రం.. నెలలోపే స్ట్రీమింగ్

ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన '28 డిగ్రీస్ సెల్సియస్'.. సైలెంట్గా ఓటీటీలోకి వచ్చేసింది.

'పొలిమేర' సిరీస్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన థ్రిల్లర్ చిత్రం '28 డిగ్రీస్ సెల్సియస్'. నవీన్ చంద్ర హీరోగా నటించగా ప్రియదర్శి, వైవా హర్ష, షాలిని తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ 4న ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్ను సొంతం చేసుకుందీ చిత్రం. ఇప్పుడీ సినిమా సైలెంట్గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.





**కథేంటంటే:** కార్తిక్ (నవీన్ చంద్ర) మెడికల్ చదివే సమయంలో అంజలి (షాలిని)తో ప్రేమలో పడతాడు. అనాథ అయిన కార్తిక్ను పెళ్లి చేసుకోవడానికి అంజలి ఇంట్లో వారు అంగీకరించకపోవడంతో ఇంట్లో నుంచి వచ్చేసి పెళ్లి చేసుకుంటారు. పెళ్లి అయిన తర్వాత ఆమెకు ఆరోగ్య సమస్య వస్తుంది. 28 డిగ్రీల సెల్సియస్ వద్ద మాత్రమే ఆమె ఆరోగ్యంగా ఉంటుంది. అనుకోకుండా ఒకరోజు ఆమె చనిపోతుంది. ఆ తర్వాత ఆమె ఆత్మ కార్తిక్ను వెంటాడుతుందని అనుమానాలు కలుగుతాయి. అంజలి నిజంగా చనిపోయిందా? కార్తిక్ ఉంటోన్న ఇంట్లో చోటు చేసుకున్న పరిణామాలేంటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

రిపబ్లిక్
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/161/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

రిపబ్లిక్ స్పోర్ట్స్

# సంజు ముందే చెప్పాడు..

# వైభవ్ ఇప్పుడు చూపించాడు!

వైభవ్ ప్రాక్టీస్ గురించి ప్రతిఒక్కరికీ తెలిసిందే. నెట్స్‌లో విపరీతంగా కష్టపడే అతడి సత్తా గురించి సంజు శాంసన్ ముందే చెప్పాడు. ఇప్పుడు అది చేసి చూపించడం విశేషం.



ఇప్పుడందరి నోళ్లలో నానుతోన్న పేరు వైభవ్ సూర్యవంశీ గుజరాత్ టైటాన్స్పై 35 బంతుల్లో సెంచరీ బాదిన రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు వైభవ్ సూర్యవంశీపై గతంలోనే సంజు శాంసన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వైభవ్ బ్యాటింగ్ సత్తా ఏంటో ముందే చెప్పాడు. తప్పకుండా భారత జట్టులోకి రాగలిగే ప్లేయర్ అంటూ ప్రశంసించాడు. వైభవ్ ఐపీఎల్ అరంగేట్రం చేయకముందే సంజు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్గా మారాయి. "వైభవ్ చాలా ఆత్మవిశ్వాసంతో కనిపిస్తాడు. అకాడమీలోనే అతడి సత్తాఏంటో చూశాం. అలవోకగా సిక్సు కొట్టే సామర్థ్యం అతడి సొంతం. అలా కొడుతుంటే చూస్తూ ఉండిపోవడమే. నాకు అతడు తమ్ముడిలాంటోడు. రాజస్థాన్ రాయల్స్ డ్రెస్సింగ్ రూమ్లో చాలా పాజిటివ్ వాతావరణం ఉంటుంది. ఐపీఎల్లో అతడి సత్తా ఏంటో చూస్తాం. భవిష్యత్తులో భారత జట్టుకూ ఎంపికవడమూ ఖాయమే" అని సంజు తెలిపాడు.

### అతడి ఆటను ఆస్వాదించా: యశస్వి

మ్యాచ్ అనంతరం రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్, ఓపెనర్ యశస్వి జైస్వాల్ చిట్చాట్లో వైభవ్పై ప్రశంసలు కురిపించారు. "14 ఏళ్ల వయసులో ఇలాంటి లీగ్ లో సెంచరీ సాధించడం గతంలో ఎప్పుడూ విని ఉండం. ప్రపంచస్థాయి బౌలర్లు సిరాజ్, రషీద్, ఇషాంత్ బౌలింగ్ను ఎదుర్కోవడం అద్భుతం" అని రియాన్ వ్యాఖ్యానించాడు. "మరో ఎండ్లో ఉంటూ అతడి ఆటను ఆస్వాదించా. పెద్దగా బ్యాక్గ్రౌండ్ లేకుండా ఈ స్థాయికి వచ్చి ఆటడం చిన్న విషయం కాదు. చాలా కష్టపడిన తీరును దగ్గర్నుంచి గమనించా" అని యశస్వి వెల్లడించాడు.

## ఇంటి చిట్కాలు

# కొబ్బరినూనెలో కొన్ని పదార్థాలు కలిపితే ఇంట్లోనే సన్‌స్క్రీన్ రెడీ, బయటకొనాల్సిన అవసరమే లేదు

ఎండాకాలమైనా, ఏ కాలమైనా సరే స్కిన్‌ని అందంగా కనిపించేలా చేయాలంటే సన్‌స్క్రీన్ చాలా ముఖ్యం. అలాంటి సన్‌స్క్రీన్‌ని ఇంట్లోనే ఎలా తయారుచేయాలో తెలుసుకోండి.

సన్‌స్క్రీన్.. స్కిన్‌కేర్‌లో కచ్చితంగా ఉండాల్సిన ఐటెమ్. ఏ సీజన్ అయినా, ఇంట్లో ఉన్నా, బయటకెళ్లినా సన్‌స్క్రీన్ వాడడం చాలా ముఖ్యం. అందుకే, చాలా మంది క్రీమ్స్ రాసినా, రాయకపోయినా దీన్ని మాత్రం రాస్తుంటారు. అందుకే, స్కిన్ కేర్ ప్రొడక్ట్స్‌లో వీటికి డిమాండ్ ఎక్కువ. మార్కెట్‌లో వీటి ఖరీదు చాలా ఎక్కువ. అయితే, ప్రతిసారి వీటిని అంతంత డబ్బు పెట్టి కొనలేరు. అలాంటప్పుడు ఇంట్లోనే వీటిని ఎలా కొన్ని పదార్థాలతో కలిపి తయారుచేసుకోవచ్చు. ఈ సన్‌స్క్రీన్‌ని ఇంట్లోని పదార్థాలతోనే తయారుచేస్తాం. కాబట్టి, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉ ండవు. అయితే, ఇక్కడ ఓ విషయం చెప్పాలి. ఇంట్లో తయారుచేసిన సన్‌స్క్రీన్స్ కమర్షియల్ సన్‌స్క్రీన్స్ ఇచ్చినంత ప్రొటెక్షన్‌ని ఇవ్వలేవు. కానీ, అప్పుడప్పుడు వీటిని కూడా వాడొచ్చు. బయట కొనకుండా ఇంట్లోనే తయారుచేసింది వాడాలంటే మాత్రం దీన్ని చూస్ చేసుకోవచ్చు.


### కావాల్సిన పదార్థాలు



పావు కప్పు కొబ్బరినూనె
పావు కప్పు షియా బటర్
2 టేబుల్ స్పూన్ల జింక్ ఆక్సైడ్ పౌడర్
10 చుక్కల బీస్ వ్యాక్స్ పెలెట్స్
10 చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ మీకు నచ్చినది(ఆప్షనల్)



### తయారీ విధానం



- ఈ సన్‌స్క్రీన్‌ని మనం డబుల్ బాయిల్ మెథడ్‌లో తయారుచేస్తాం. ఓ బౌల్‌లో వాటర్ పెట్టి సిమ్‌లో పెట్టాలి. అందులో మరో చిన్న బౌల్ వేసి కొబ్బరినూనె, షియా బటర్, బీస్ వాక్స్ అన్నీ వేసి కరగనివ్వాలి.
- అన్నీ బాగా కలిసి కరిగిపోయాక మంట తగ్గించాలి. దీన్నంతా బాగా కలిపి వేడి తగ్గనివ్వాలి.
- తర్వాత జాగ్రత్తగా జింక్ ఆక్సైడ్ ఇందులో కలపాలి. బాగా కలపాలి.
- ఇదే స్టేజ్‌లో మీకు నచ్చితే ఎసెన్షియల్ ఆయిల్ వేసి కలపాలి.

తర్వాత ఈ మిశ్రమాన్నంతా క్లీన్ అండ్ ఎయిర్ టైట్ కంటెయినర్‌లో వేయాలి.

- దీన్ని చల్లగా, సాలిడ్‌గా మారేవరకూ చూడాలి.

### ఎలా వాడాలి




- ఈ సన్‌స్క్రీన్‌ని మనం బయటికి వెళ్లేటప్పుడు ముందు ఎండ తగిలే ప్రాంతంలో రాయాలి.
- ప్రతి రెండు గంటలకి ఓ సారి దీన్ని రాయాలి.
- అయితే, ఇందులో కమర్షియల్ సన్
- స్క్రీన్స్‌తో పోలిస్తే తక్కువగా ఎస్పీఎఫ్ ఉంటుంది. కాబట్టి, ఎండలో ఉన్నప్పుడు స్కార్ఫ్ వాడడం, మళ్లీ మళ్లీ అప్లై చేయడం వంటివి మంచిది.
- అదే విధంగా, ఇందులో వాడే పదార్థాలన్నీ నేచురలే అయినప్పటికీ వాడే ముందు ప్యాచ్ టెస్ట్ తప్పనిసరి. ఎందుకంటే కొంతమందికి అలర్జీలు వచ్చే అవకాశం ఉంది.

### కొబ్బరినూనె, అలోవెరా



పైన చెప్పినది కాస్తా కష్టమైనది. అయితే, ఈజీగా తయారుచేయాలంటే మాత్రం ఓ గిన్నెలో అలోవెరా జెల్ కొబ్బరినూనె సమాన భాగంలో తీసుకుని బాగా కలపాలి. ఇదంతా క్రీమీ టెక్చర్ వచ్చేవరకూ కలపాలి. దీన్ని సన్‌స్క్రీన్‌లా వాడొచ్చు. అయితే, ముందుగా చెప్పినట్లు ఇందులో ఎస్పీఎఫ్ తక్కువగా ఉంటుంది. కాబట్టి, మళ్లీ మళ్లీ రాయాలి. ఎండలో బయటికి వెళ్లినప్పుడు కచ్చితంగా బాడీని కవర్ చేసే బట్టలు వేసుకోవాలి.



**గమనిక:** ఇది సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది ఏ విధంగానూ ఏ మెడిసిన్ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి. తెలుగు సమయం ఈ విషయాల్ని ధృవీకరించడం లేదు. ఖచ్చితత్వం, ప్రభావానికి తెలుగు సమయం బాధ్యత వహించదు.త్రమే. ఇది ఏ విధంగానూ ఏ మెడిసిన్ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి. తెలుగు సమయం ఈ విషయాల్ని ధృవీకరించడం లేదు. ఖచ్చితత్వం, ప్రభావానికి తెలుగు సమయం బాధ్యత వహించదు.

